# నవ్వుల ప్రపంచం-5




వి.శ్యామ్ కుమార్

❖ తాత “నా చిన్న తనంలో బియ్యం బస్తా పదిరూపాయలు ఉండేది” అన్నాడు.
మనవడు రాము “ఇప్పుడు ఖాళీ బస్తా పదిరూపాయలు” అన్నాడు.

❖ రజిత “మన అబ్బాయికి ఈసారి లెక్కల్లో సెంట్ పర్సెంట్ మార్కులు వచ్చాయండి అంది సంతోషంగా.
భర్త కర్కోటకరావు అది చాలదు ఇంకా బాగా చదవమని చెప్పు అన్నాడు యదావిధిగా అన్నాడు.

❖ బ్యూటీ పార్లర్‌లో...
రీటా “నా ముఖాన్ని అందంగా చెయ్యాలి. ఎంతవుతుంది? అని అడిగింది.
బ్యుటీషియన్ “ఐదు వేలవుతుంది” అంది.
రీటా “ చాలా ఎక్కువ. మరేదైనా చవక చిట్కా చెప్పకూడదూ” అంది.
బ్యుటీషియన్ “తప్పకుండా ముఖం మీద

మేలిముసుగువేసుకొని బయటికి వెళ్ళండి'' అంది.

❖ ఓనర్ ''కారుకు పంక్చర్ ఎలా అయింది? అని అడిగాడు.
డ్రైవర్ ''రమ్ బాటిల్‌మీదనుంచి చక్రం వెళ్ళింది.
ఓనర్ ''రోడ్డు మీద బాటిల్ చూడలేదీ? అడిగాడు.
డ్రైవర్ ''విస్కీ బాటిల్ అయితే చూసేవాణ్నే. అదే నాకు ఇష్టం'' అన్నాడు.

❖ రిమోట్ కంట్రోల్‌ను ఎందుకు తయారు చేశారు?
జ: టీవీ చూసేది ఎలాగూ బద్దకస్తులే కదా. అది గమనించి.

❖ హైదరాబాద్‌లో...
రామారావు ''మీ అబ్బాయి ఇల్లు వదిలి వెళ్ళిపోయాడట కదా'' అన్నాడు.
సుబ్బారావు ''అదే కాదు ఇంటి పేపర్లు కూడా పట్టుకెళ్ళాడు'' అన్నాడు బాధగా..

❖ టీచర్ "బాక్టీరియా బొమ్మ గీయమంటే ఖాళీ పేపర్ ఇచ్చావేం? అంది.

రాము "బాక్టీరియా కళ్ళకు కనిపించదు కదండి" అన్నాడు.

టీచర్ " అయితే అమీబా, హైడ్రా బొమ్మలు గీయమన్నా ఇదేపని చేస్తావు కాబట్టి. మొత్తం పదిహేను మార్కులు కట్" అంది.

❖ టీచర్ "రామూ నీకు అన్ని సబ్జక్టుల్లో నూటికి నూరు మార్కులు వచ్చి లెక్కల్లో 35 మాత్రమే వస్తే ఏం చేస్తావు? అంది.

రాము "చాలా సంతోషిస్తాను మేడమ్ నాకింత వరకూ ఏ సబ్బక్టుల్లోను 20 మార్కులు దాటలేదు" అన్నాడు.

❖ రాము "మీరు సిలబస్ అంతా పూర్తి చేసినా ఓ సందేహం మిగిలిపోయింది" అన్నాడు.

టీచర్ "ఏంటది? అని అడిగింది.

రాము "పరిక్షల్లో ఏ ప్రశ్నలు వస్తాయనేది" అన్నాడు.

❖ పేషెంట్ ‘‘ఈ మద్య ఏదీ జీర్ణం కావడంలేదు’’ అన్నాడు.
డాక్టర్ ‘‘ ఈ మందులు వాడండి’’ అన్నాడు బిల్లు ఇస్తూ..
పేషెంట్ బిల్లును చూస్తూ ‘‘ఇది కూడా జీర్ణం కావడం లేదు’’ అన్నాడు.

❖ అనీల్ ‘‘ ఆ హారిక నీ మనసు దోచుకుందన్నావ్’’ తర్వాత ఏమయింది అని అడిగాడు.
సునీల్ ‘‘ఈ మద్య నా పర్సును కూడా దోచుకుంది’’ అన్నాడు బాధగా.

❖ రజిత ‘‘ పెళ్ళయినప్పటినుంచీ మా మద్య ఎలాంటి గొడవలు లేవు’’ అంది సంతోషంగా.
మల్లిక ‘‘మీ ఆయన తెలివైనవాడు కాబట్టి నీతో పెట్టుకోడు’’ అంది.

❖ జీవితంలో రెండు స్పీడ్ బ్రేకర్‌లు ?

జ: జాతకం, వాస్తులు.

❖ మంచి సినిమాలో అడ్డొచ్చే రెండు విషయాలు?

జ :డాన్సులు, ఫైట్లు.

❖ ఎంత మంచి స్టుడెంట్‌కైనా ఉండే వ్యామోహం?

జ: ఇంజనీరింగ్ చెయ్యాలనిపించడం.

❖ ప్ర: మంచి ఇంజనీర్ తయారు చెయ్యాలంటే?

జ : ఆరేళ్ళనుంచే సాన పట్టాలి.

❖ అమెరికా బాలుడు "మా దేశంలో ఎవరికైనా ఉద్యోగం దొరకుతుంది" అన్నాడు గొప్పగా.

ఇండియా బాలుడు "మా వాళ్ళు ఇంజనీరింగ్ ఉద్యోగమే చేస్తారు. ఏదేశంలో దొరికినా" అన్నాడు గొప్పగా.

❖ రామారావు "మీ ఆవిడ మాట్లాడుతుంటే ఒక్క ముక్కా అర్థంకాలేదు" అన్నాడు.
వెంకట్రావు : ఆమె కర్ణాటక సంగీతంలో విద్వాంసురాలు. అదీ సంగతి" అని వివరించాడు.

❖ సౌమ్య : "నాకు సంగీతం అంటే చాలా ఇష్టం" అంది.
విపుల : నువ్వు పాటలు పాడతావా? ' అని అడిగింది.
సౌమ్య : పాడను అంది.
విపుల : ఎందుకు? అని అడిగింది.
సౌమ్య : సంగీతాన్ని చెడగొట్టం ఇష్టంలేక " అంది నిజాయితీగా.

❖ సభలో...
సుసీల " ఆమె పాట పాడుతుంటే చుట్టూ సెక్యూరిటీవాళ్ళు నిలబడ్డారేం? అని అడిగింది.
భర్త వెంకట్ " వినేవాళ్ళ నుండి ఆమెను రక్షించడానికి" అని వివరించాడు.

❖ సినిమా హాల్లో...

చింటూ.. హీరో పాటపాడుతూ, డాన్సు కూడా ఎందుకు వేస్తున్నాడు" అడిగాడు

తండ్రి " పాట ఎలాగూ వినపడదు కదా, మనకు అలాగైనా అర్థం కావాలని" అని వివరించాడు.

❖ గాయకుడు "నాకు పాటలు పాడడం రాదని అర్థమైంది అన్నాడు.

మిత్రుడు " మరి పాడడం మానెయ్యొచ్చుకదా" అని అడిగాడు.

గాయకుడు " ఎలా మానను మార్కెట్లో నా పాటల సీడీలకే సేల్స్ ఎక్కువ అన్నాడు.

❖ సృజన " మీకు చుట్టాలు ఎక్కువ కదా. ఎందుకు? అని అడిగింది.

అంజన " మా వారికి పదికోట్ల రూపాయల లాటరీ తగిలినప్పట్నుంచి చుట్టాలు ఎక్కువయ్యారు" అంది.

❖ అంజన : నువ్వు ప్రేమిస్తున్న ఆనంద్‌ని అంతగా నమ్మొద్దు అంది.

హారిక : ఎందుకని అని అడిగింది.

అంజన : వాళ్ళ నాన్న రాజకీయ నాయకుడు. ఎప్పుడూ పార్టీలు మారుస్తుంటాడు. అని చెప్పింది.

❖ రేడియో ఎనౌన్సర్ ఉలికి పడేదెప్పుడు?

జ: శ్రోత ఏదైనా పూర్తిగా వినబడే పాటను వినిపించమని కోరినప్పుడు.

❖ ఈ సారి గెలిచే పార్టీ?

జ : పూర్తి ఉచితంగా బియ్యం ఇచ్చేపార్టీ.

❖ శ్రోత : మీరు తెలుగులో, ఇంగ్లీషు మాటలు మిక్స్‌చేసి ఎందుకు మాట్లాడతారు? అని అడిగాడు.

ఎఫ్.ఎమ్ ఎనౌన్సర్ ‘ అలా అయితేనే అందరికీ అర్ధమవుతుందని’ అని వివరించింది.

❖ విలేఖరి "మీకు మీ ముప్పయి సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏమి తెలుసుకున్నారు అని అడిగాడు. రాజకీయ నాయకుడు "అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలో ఉన్న వాళ్ళని తిట్టాలని " చెప్పాడు నిజాయితీగా.

❖ ముఖ్యమంత్రి : మా ఎమ్మెల్యేలకి కుస్తీలో ట్రైనింగ్ ఇప్పించాలనుకుంటున్నాం అన్నాడు.
విలేఖరి : ఎందుకు? అని అడిగాడు ఆశ్చర్యంగా.
ముఖ్యమంత్రి "మన అసెంబ్లీలో నెగ్గుకురావాలంటే అదే సరైన మార్గం అని వివరించాడు.

❖ హీరోయిన్: నేను నటించిన మహాముదురు' సినిమాలోని నా పాత్ర అంటే నాకు చాలా ఇష్టం అంది.
విలేఖరి : ఎందుకు అని అడిగాడు.
హీరోయిన్ : ఆ పాత్రతో నా రెమ్యునరేషన్ చాలా పెరిగింది అని చెప్పింది.

❖ ఎదుటి బెర్త్ అతను నన్ను అవమాన పరుస్తున్నాడు" అంది కావ్య రైల్వే పోలీస్‌తో..
"నేను ఆమె వంక కూడా చూడలేదు" అన్నాడు ఎదుటి బెర్త్ అతను.
"అది నన్ను అవమానించినట్టు కాదా, అంది కావ్య కోపంగా..

❖ "ఎప్పుడూ హెూటళ్ళు, ఐస్‌క్రీమ్ పార్లర్ వెళ్దామంటావు ఎందుకు? అని అడిగాడు నరేష్.
"మన పెళ్ళయిన తర్వాత నువ్వు తీసుకెళ్తావో లేదో తెలియదు కదా" అంది సుస్మిత.

❖ "నా రోగం తగ్గుతుందంటారా డాక్టర్?" అని అడిగాడు పేషెంట్.
"దేవుడికి దండం పెట్టుకోండి. నేనూ అలాగే దండం, పెట్టుకొని క్లినిక్‌కి వస్తాను" అన్నాడు డాక్టర్ దైవాదీనం.

❖ చింటూ: "మాడాడి ఏ ఏజ్,  ఉన్న వాళ్ళనైనా యంగ్‌గా మారుస్తారు" అన్నాడు.

బంటి: "ఆయన మెజిషియనా?" అని అడిగాడు.

చింటూ:" మేకప్ మాన్" అన్నాడు.

❖ సునంద: 'మీ ఇంట్లో టేబుల్స్ విరిగి ఉన్నాయేం?" అని అడిగింది.

ప్రియ: " మా ఆయన లాయర్‌గా  ప్రాక్టీస్ చేస్తుంటార్లే" అంది.

❖ సుప్రియ: "మా బాస్, నాకు లవ్ లెటర్ ఇచ్చాడే ఎలా?" అంది కంగారుగా

నమిత: "దాన్ని వాళ్ళవిడకు పంపు" అంది.

❖ "మనిషి మాటలకు విలువ ఉందని ఎలా తెలుస్తుంది?

సెల్‌ఫోన్ బిల్లు వచ్చినప్పుడు.

❖ పోలీస్: పట్టపగలే దొంగతనం చేస్తున్నావా?''
అన్నాడు.
దొంగ: ''ఓవర్ టైమ్ చేస్తున్నాను సార్'' అన్నాడు.

❖ పేషంట్: ''డాక్టర్ మూడు రోజులుగా భోజనం చేయలేకపోతున్నాను. అన్నాడు బాధగా.

❖ డాక్టర్:''మీ ఆవిడకు నచ్చ జెప్పవడి బాగా వంట చేయమని ఇప్పటికి హెూటల్‌లో భోజనం చేయండి'' అన్నాడు.

❖ పార్కులో సుందర్: ''నాకు ఉద్యోగం రాగానే మనం పెళ్ళి చేసుకుందాం అన్నాడు''
ఆనంది: '' అంటే జీవితాంతం పెళ్ళి చేసుకోకుండా ఉండాలా'' అంది కోపంగా.

❖ దొంగ: ''మర్యాదగా పర్స్ ఇస్తావా, లేక కాల్చేయ్ మంటావా? పిస్టల్ చూపిస్తూ అన్నాడు.

❖ డాక్టర్: "బలానికి నేను రాసిన మందు తాగలేదా ఎందుకు?" అని అడిగాడు.
పేషంట్:"దాని మూత తీయడానికి బలం లేక" అన్నాడు.

❖ మామగారు: "ఇంటికి వెళ్ళాకా, క్షేమంగా చేరినట్టు ఫోన్ చెయ్యండి అల్లుడుగారు." అన్నాడు.
అల్లుడు: "మీరేమైనా ఫోన్ కొనిచ్చారా. రిజార్జింగ్ చేయించారా అన్నింట్లో అసంతృప్తే నాకు" అన్నాడు ఆవేదనగా.

❖ ఆఫీసర్: "ఏంటలా దిగులుగా కనిపిస్తున్నావ్ సుబ్బారావు ఏమైనా సమస్యా?" అని అడిగాడు.
సుబ్బారావు: "మా ఆవిడ ఇదేమైనా ఆఫీసు అనుకున్నారా" అని  పొద్దున్నే లేపేస్తుంది సార్" అన్నాడు ఆవలిస్తూ.

❖ సునీత: "ఇద్దరు అమ్మాయిల్ని పెళ్లి చేసుకుంటే

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Navvula+Prapancham+5](http://kinige.com/book/Navvula+Prapancham+5)

* * *